# వేయి రూపాయలు....

శ్రీ కె. సభా

★

అబ్బా! ఎంత అదృష్టం! ఎంతటి సుదినం! ఏడాది ఫలితం! ఎముకలు విరిచి నడుమును విరిచి, చెమటలు కార్చినందుకు ప్రతిఫలం. వేయిరూపాయలు ఒక్కమారుగా చూచే యోగం కలిగింది. ఒక నిరుపేద రైతు జీవితంలో అవి మహోజ్వల ఉత్సవాలు. మహోన్నత నిమిషాలు. అందుకే రామప్ప ఉబ్బితబ్బిబ్బయిపోయాడు.

ఆ డబ్బు నేం చేయాలి?

ఆలోచించాడు. ఎడ్లులేని సేద్యం ఏడ్చినట్లే వుంటుంది. ఒక జత ఎడ్లుంటే వ్యవసాయం ఎంత చక్కగా సాగేది. ఎంత భూమిని సాగుచేయవచ్చు! ఎరువు మడకల సేద్యమూ ఎరువుకొంపల కాపరమూ, ఎరువు కాంతల సంబంధమూ శాశ్వతమని ఎలా చెప్పడం!

రామప్ప గట్టిగా నిర్ణయించుకున్నాడు. వేయి రూపాయలతో ఎడ్లు కొని తీరాలి.

శాస్త్రిని సందర్శించి ఒక చక్కని లగ్నం నిర్ణయించుకుని పయనమయ్యాడు.

అవి చీకటిరోజులు. దారిలో కనబడ్డ గ్రామంలోనే ఆగవలసి వచ్చింది. ఆగాడు.

సామయ్య రామప్పను చూచాడు. విషయం తెలుసుకున్నాడు. ఇంటికి ఆహ్వానించాడు...

రామప్పగారికి భోజనం పెట్టాడు. ఏవేవో విషయాలు వాడి సంభాషణలో దొర్లిపోయినై. రాత్రి కావచ్చింది. నులక మంచంమీద పరుపువేసి రామప్పను పడుకోమన్నాడు.

సామయ్య దిగువనే పడుకున్నాడు. కానీ అతెందుకో నిద్రపట్టలేదు. అతని హృదయంలో ఏవేవో క్రొత్త ఆలోచనలు పుట్టుకొస్తున్నై.

"వేయి రూపాయలు"

ఎంత మొత్తం... పది వందలు...

ఆ రూపాయలు లాక్కుంటే రెండేళ్లు హాయిగా తీయగా ఖర్చు పెట్టుకోవచ్చు. ఆ డబ్బులతో అంగడి పెడితే అబ్బో ఎంతలాభం! సారాయి కాచితే... ఐదువేలు సంపాదించవచ్చు...

ఎలాగా లాక్కోడం?

యుద్ధాలెందుకు చేస్తున్నారు?

ఆయుధాలెందుకు కనిపెడుతున్నారు?

అణువు బాంబు యెందుకొచ్చింది...?

అంతా డబ్బుకోసమే!

కోటి విద్యలు కూటికోసమే.

మాఘ మాసంలో వేకువన స్నానం చేసి నాలుగు రేగుపళ్లు బ్రాహ్మడికి దానం చేస్తే ఎన్ని పాపాలు చేసినా నశిస్తాయి.

అలాంటి పాపాలు చేసి యిలాంటి మార్గాలతో పరిశుద్ధులైన వారి జీవిత చరిత్ర లెన్నిలేవు?

దొంగలించడం ఎలాగా? ఒకడికే సాధ్యమా! కాదు కాదు మల్లుగాడిని మాట్లాడుకోవాలి, చడీ చప్పుడు లేకుండా.

అంతే అంతకంటే మార్గంలేదు.

సామయ్య తలుపుతీసుకుని బయటికి వెళ్లాడు.

రామప్ప కంటిమీద రెప్ప వేయలేదు. ఇంటి దగ్గర భార్య అన్నది.

"జాగ్రత్త జాగ్రత్త"

ఏమో... ఏమి జరుగుతుందో... ఇత డెలాంటి వాడో... ఇరవైయేళ్ళ క్రితం యిదే వూళ్ళో రెండు వందల కోసం పచ్చి ప్రాణాలు తీశారట. ఆ విషయం గమనానికి వచ్చింది. గుండెలు వేగంగా కొట్టుకున్నై. పడుకోడానికి భయమేసింది. భయానికి తగ్గట్టు సామయ్య వెళ్ళి అరగంటైనా యింకా రాలేదు.

భార్య కళ్ళముందే వున్నట్టుంది. లేచి రమ్మంటోంది. ఇల్లువాకిలి కనబడింది. పైర్లు కనబడుతున్నై.

రామప్ప పైకి లేచాడు. చప్పుడు లేకుండా వెలుపలికి వచ్చాడు. ఎవరో వస్తున్నట్టు కనిపించింది...గోడ చాటున దాక్కున్నాడు. అతడు లోపలి కెళ్లాడు...

రామప్ప లేచి నిల్చున్నాడు...మళ్లా యెవరో వస్తున్నట్టు చప్పుడైంది. కసవు గాడిలో కూచున్నాడు...ఇద్దరు వ్యక్తులు నెమ్మదిగా వెళ్లారు.

అంతే...అత డక్కడే ఉన్నాడు...ఐదు నిమిషాలు గడచినై...వెనుక వెళ్ళిన ఇద్దరూ వెలుపలికి వచ్చారు...ఏదో చెవుల్లో మాట్లాడుకున్నారు. ఏమీ వినబల్లేదు. లోపలి కెళ్లారు...

అంతే...అత డక్కడే ఉన్నాడు. ఐదు నిమిషాలు గడచినై...వెనుక వెళ్ళిన ఇద్దరూ వెలుపలికి వచ్చారు...ఏదో చెవుల్లో మాట్లాడుకున్నారు ఏమీ వినబళ్ళేదు. లోపలి కెళ్ళారు.

సామయ్య మల్లుగ డు మంచంవద్ద కెళ్లారు.

సామయ్య...మనిషిని అదిమిపట్టాడు...మల్లుగాడు గొంతు బాగా కప్పేశాడు.

అంతా ముగిసిందనుకున్నాడు. కానీ సామయ్యకు డబ్బు చిక్కలేదు. మల్లయ్య నడిగాడు. నేను తీసుకోలేదన్నాడు. సత్యం చేశాడు.

సామయ్య నమ్మలేదు. మల్లయ్య సామయ్యను అనుమానించాడు.

సామయ్య కూతురు మేలుకుంది. దీపం పట్టుకుని వచ్చి చూచింది.

ఆమె గుండెలు వ్రక్కలైనై.

దీపం జారిపోయింది.

మల్లు చూడలేక మూచి కంపింపు దొడు తీశాడు.

సామయ్య మంచంమీదే వాలిపోయాడు.

సామయ్యకు కళ్లు తిరిగినై. మెదడు వేడెక్కింది.

కూతురు ఏడ్వబోతోంది...నోరు పెగల్లేదు.

ఎంత ఘోరం!

సామయ్య అల్లుణ్ణే కొట్టించాడు. ఆమంచం మీద పడుకున్నది రామప్పగాదు...రామప్ప వెళ్లాక సామయ్య అల్లుడు నాటకం చూచివచ్చి పడుకున్నాడు...

సామయ్య కూతురు మెల్లగా ఏడుస్తోంది... సామయ్య ఆమెను వేడుకున్నారు.

ఆమె పాదాలు పట్టుకున్నాడు. అల్లుడు కట్లన్ని విప్పారు, ప్రాణం దక్కింది. అన్నిదేవుళ్ళకు మొక్కారు. జీవం దక్కింది.

రామప్ప అన్నీ గమనిస్తూనే వున్నాడు. వెయ్యిరూపాయలు జీతం ఇంక పనైంది కదా... విసుగుపుట్టింది.

భవిష్యత్తు ఎవరికి తెలుసు. ఎద్లు పట్టాక ఏదైనా రోగం వచ్చి చనిపోతే...ఎవరిస్తారు... ఈ డబ్బు శాశ్వతమా?

రామప్ప సామయ్య చేతిలో వేయిరూపాయలు పెట్టాడు. సామయ్య నమ్మలేకపోయాడు. రక్తమ్మ చిత్రంలా నిలిచిపోయింది. అకస్మాత్తుగా దెబ్బ తగిలినదని చెప్పమని చెప్పి రామప్ప బయలుదేరాడు. సామయ్య పుచ్చుకోమని బతిమాలాడాడు పుచ్చుకోకనే వెళ్ళిపోయాడు.

సామయ్య పన్నెండు వందలకు ఎద్లుపట్టాడు. రామప్ప ఏమీ తోచకుండా ఇంటికెళ్లాడు. భార్య అడిగితే ఎద్లు మర్నాడు వస్తాయని అబద్ధం చెప్పాడు.

నిజంగా మరునాడే సామయ్య ఎద్లతో యింటికొచ్చాడు. రామప్ప వద్దన్నా ఎద్లు ఉంచుకోమన్నాడు. ఆరాత్రి రామప్ప యింట్లో ఇద్దరూ ఒకే నులకమంచంపై పడుకుని హాయిగా నిద్రించారు.

---

బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ (ఒకరి రక్తములు మరొకరి శరీరములో ప్రవేశింపజేయుట) ప్రపంచంలోని దేశాలన్నిటికంటె ముందుగా ఏర్పాటుచేసినది.